క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించే వారికే ఓటు వేయండి



అమరచింత: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలంటూ పట్టణంలో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలను గాలికొదిలిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే అది బీజేపీకే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో భరత్‌భూషణ్, మేర్వ రాజు, క్యామ భాస్కర్, ఉపాధ్యాయుడు క్యామ సుభాష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని అమ్మపల్లికి చెందిన ఊషన్న(55) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఊషన్న కుటుంబ పరిస్థితిని స్థానిక సర్పంచ్ రమేష్ ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీపీ తన వంతు సాయంగా రూ.5వేలు పంపించారు. ఆ నగదును సర్పంచ్ రమేష్ బాధిత సభ్యులను పరామర్శించి, భార్యకు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఆత్మకూర్: అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం చైర్ పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ పంపిణీ చేశారు. ఆత్మకూర్ పట్టణానికి చెందిన దొబ్బలి ప్రశాంతికి రూ.60 వేలు, పార్వతమ్మకు రూ.26 వేలు చెక్కులను కుటుంబసభ్యులకు అందజేశారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కృషి ఫలితంగా బాధితులకు న్యాయం చేకూరుతుందని వారన్నారు. కార్యక్రమంలో మండ్ల రామకృష్ణ, గడ్డమీది శ్రీను, మోసిన్, శ్రీధర్‌జ్యోషి, విజయ్, చందుగౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



ఆత్మకూర్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో హెల్త్‌కేర్, బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్, టూవీలర్స్ అంశాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు నాగమణి, పాల్, జయమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు షకీల్‌అహ్మద్, లత, అంజలన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

బయ్యన్న తూముకు మరమ్మతు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గణపసముద్రం చెరువు బయ్యన్న తూమును శుక్రవారం గట్టుకాడిపల్లి సర్పంచ్ దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రైతులు మరమ్మతు చేసుకున్నారు. సుమారు నాలుగేళ్లుగా ఈ తూము షెటర్ పాడైపోయి నీళ్ల రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రైతుల బాధలు గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేకంగా పైపులు ఇప్పించడంతో నీటిని పంటలకు పారించారు. ప్రస్తుతం చెరువులో నీళ్లు పూర్తిగా తగ్గడంతో గట్టుకాడిపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులు పెద్ద సంఖ్యలో తూము దగ్గరకు చేరుకుని షెటర్‌ను తీసి రెండు రోజులుగా మరమ్మతు చేయించి తిరిగి బిగించారు. ఐబీ ఏఈ వెంకటేష్ రైతులకు సహకారం అందించారు.



మొక్కలతోనే జీవ మనుగడ

పాన్‌గల్: వేసవి కాలం దృష్ట్యా మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. వాటితోనే జీవ మనుగడ ఆధారపడి ఉందని తెలిపారు. శుక్రవారం చెట్టు–చెట్టుకు నీరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దావాజీపల్లి ప్రకృతి వనంలో, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీరు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు నీరు పట్టాలని, నర్సరీల్లో మొక్కలకు వాటరింగ్, నీడ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎండిన మొక్కల స్థానంలో కొత్త వాటిని నాటాలన్నారు. అనంతరం గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరీక్షలపై ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్యయాదవ్, పంచాయితీ కార్యదర్శి విజయలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దావాజిపల్లిలో మొక్కలకు నీరు పడుతున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి

మొక్కలు నాటిన విద్యార్థులు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మనిగిళ్ల జెడ్పీహెచ్‌లో కొనసాగుతున్న అక్షరదీక్ష కార్యక్రమం 38వ రోజుకు చేరుకుంది. అక్షరదీక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అక్షరదీక్ష పాటిస్తున్న విద్యార్థులు గుర్తుగా ఇళ్ల వద్ద మొక్కలు నాటాలని ప్రతి విద్యార్థికి బాదం, మునగ, కానుక మొక్కలను పంపిణీ చేశారు. పదో తరగతిలో ఉన్న సమయంలో అక్షర దీక్ష కార్యక్రమం గుర్తుగా ఈ మొక్కలు చిరస్థాయిగా గుర్తుంటాయన్నారు. 10వ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు కష్టపడి చదవి మంచి ఫలితాలు సాధించాలని హెచ్ఎం శంకర్‌గౌడ్ సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, సురేఖ, చంద్రకళ, విజయ్‌కుమార్, ఆర్‌డీఎస్ సభ్యులు జ్యోతి, అరుణ తదితరులు ఉన్నారు.



మనిగిళ్లలో..

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న రేవల్లి విద్యార్థిని సాయిలక్ష్మి



నాగర్‌కర్నూల్ ఎస్పీ నుంచి బహుమతి అందుకుంటున్న అమరచింత విద్యార్థిని స్నేహ

అమరచింత: క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్‌లో ఇంగ్లిష్ పదాల నైపుణ్యంపై శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అమరచింతకు చెందిన జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చారని పాఠశాల హెచ్ఎం బలరాముడు తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో పదో తరగతి చదువుతున్న ఎస్.స్నేహ మొదటి బహుమతిని సాధించి రూ.పది వేల నగదు బహుమతిని నాగర్‌కర్నూల్ ఎస్పీ మనోహర్ చేతుల మీదుగా అందుకుందని తెలిపారు. అదేవిధంగా తెలుగు మీడియంలో పదో తరగతి చదువుతున్న వి.స్నేహ రెండో బహుమతి సాధించి రూ.4వేల నగదు బహుమతిని గెలుచుకుంది. జూనియర్ విభాగంలో మండలంలోని కొంకన్వానిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న శ్రీనాథ్ మొదటి బహుమతిని సాధించి రూ.4వేల నగదు బహుమతిని పొందినట్లు తెలిపారు. పాఠశాల నుంచి పాల్గొని రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

గోపాల్‌పేట: నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉయ్యాలవాడ సమీపంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లిష్ పదజాల పరీక్షలో రేవల్లి కస్తూర్బాగాంధీ పాఠశాలకు చెందిన సాయిలక్ష్మి అత్యంత ప్రతిభ కనబర్చిందని ఎస్ఓ జ్యోతి తెలిపారు.

మోటార్ల దొంగలు కోర్టులో హాజరు

చిన్నంబావి: మండలంలోని అమ్మాయిపల్లిలో ఇటీవల మోటార్ల దొంగతనానికి పాల్పడుతున్న గ్రామానికి చెందిన దామోదర్‌గౌడ్, మోహన్‌గౌడ్‌ను అరెస్టు చేసి విచారణ అనంతరం కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ వస్తంనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మండలంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అనుమానితులు ఉంటే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. అదే విధంగా వరుస దొంగతనాల నేపథ్యంలో దాతలు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

పాన్‌గల్: పాలమూరు, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ యూనియన్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ రద్దు కోసం వారికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని సీపీఎస్ యూనియన్ ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును గుర్రం చెన్నకేశవరెడ్డికి వేసి గెలుపునకు కృషి చేయాలన్నారు.

మహిళలు సాధికారత సాధించాలి



ఖిల్లాఘనపురం: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మహిళా సాధికారతపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం చదువుకునేలా చేస్తుందన్నారు. కుటుంబ పోషణ చేసుకుంటూనే ప్రత్యేక రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. మహిళలు తమకు నచ్చిన రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాదర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

పాన్‌గల్: అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో సర్పంచ్ శాంతమ్మ, వైద్య సిబ్బందితో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాముల పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచు సత్యంయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పవన్‌కుమార్, ప్రియాంక, సూపర్‌వైజర్ సత్యమ్మ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

వనపర్తి క్రైం: కార్మిక వ్యతిరేక కోడ్‌ల రద్దు, హక్కుల సాధన కోసం ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి మండలంలోని చిట్యాల, చిమనగుంటపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పట్టణ ప్రాంతానికి ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చిట్టెమ్మ, విజయ, రేణుక, వెంకటస్వామి, జ్యోతి తదితరులు ఉన్నారు.

చిన్నంబావి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలో మండల ప్రజా సంఘాల సదస్సును రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రజా సంఘాల సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెల 12న మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్, ఆది, వెంకటస్వామి, గోవిందమ్మ, దర్గా స్వామి, కురుమూర్తి రెడ్డి, శ్రీను, ఓగులయ్య, రంగన్న ఉన్నారు.



మాట్లాడుతున్న రాజేందర్‌గౌడ్

మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి



పాన్‌గల్: విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, మండల నోడల్ ఆఫీసర్ శంకరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లితండా ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. భోజనంలో నాణ్యత లోపిస్తే వంట ఏజేన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, బాల్యానాయక్, పంచాయతీ కార్యదర్శి నర్మద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా 'రావుల'

వనపర్తి క్రైం: ఆటో యూనియన్ కార్మికులకు అన్నిరకాలుగా మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి అండగా నిలిచారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆటో కార్మికులు టీడీపీ సభ్యత్వాలు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఏ అవసరం వచ్చిన వెంటనే తనవంతు సాయం అందించడంలో రావుల ముందు వరుసలో ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో మహ్మద్ ఖలీల్, అనిల్, రసూల్, కురుమయ్య, శ్రీను, రాములు తదితరులు ఉన్నారు.



పదోన్నతుల్లో పారదర్శకత

అమరచింత: ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థిగా గెలిపిస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల శాసన మండలి అభ్యర్థిగా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి మద్దతుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, అరుణ్‌కుమార్, జుబేర్, మహంకాళీ విష్ణు, శ్యామ్, విష్ణు, హన్మత్‌నాయక్, మహేందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, నాగునాయక్, పోతు శ్రీధర్, విష్ణువర్ధన్‌యాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డినే ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంతో పాటు బొల్లారం, తూంకుంట, సంగినేనిపల్లి, కల్వరాల, గోవర్ధనగిరి పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 317 జీఓను రద్దు చేస్తామని, పీఆర్సీ, డీఏలను సకాలంలో చెల్లిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థినే ఉపాధ్యాయ ఎన్నికల్లో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీరయ్యయాదవ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నక్క విష్ణు, మంగదొడ్డి రాములు, సుబ్రహ్మణ్యం, వెంకటస్వామి, ఆంజనేయులు, సాయిబాబ కోరారు.



అమరచింతలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆలయ ఆనవాళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని మజీద్ మరమ్మతు పనుల్లో భాగంగా కనిపించిన ఆలయ ఆనవాళ్లపై శుక్రవారం విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ సంఘాల సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బస్టాండుకు సమీపంలో ఉన్న మజీద్‌కు రూ.80 లక్షలతో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో నెల రోజులుగా మరమ్మతు పనులు చేస్తున్నారు. చుట్టుగా ఉన్న ముళ్ల పొదలను తొలిగిస్తున్న సమయంలో హిందూ ఆలయాలకు సంబంధించిన రాతి స్తంభాలు కనిపించాయి. పలు హిందూ సంఘాలకు చెందిన నాయకులు, గ్రామస్తులు వాటిని పరిశీలించారు. నాటి నుంచి గ్రామంలో వీటిపై ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. మజీద్ నిర్మాణం పనులు ఆపి ఆనవాళ్లను పరిశీలించాలని శుక్రవారం కలెక్టర్‌కు పలు సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నారాయణ, రాంరెడ్డి, యాదయ్య, శాంతయ్య, శ్రీను పాల్గొన్నారు.



ఫిర్యాదు ప్రతిని చూపుతున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



మోటార్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ తదితరులు

ఖిల్లాఘనపురం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని ఎంఈఓ ఉషారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలుగు మీడియం కస్తూర్బాగాంధీ పాఠశాలలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తవ్విన బోరుబావికి మోటార్ బిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ మాట్లాడుతు కస్తూర్బాగాంధీ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్య నేటితో పూర్తి స్థాయిలో తొలిగిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు. యువశక్తి ఫౌండేషన్ వారు మధు, దేవేందర్, రవి, బాల్‌రెడ్డి తదితరులు బోరుబావిని తవ్వించగా లక్ష్మారెడ్డి మోటార్‌ను అందించారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్ష ప్యాడ్లను అందజేసినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగితాల మధు, సంతోష్, హరికృష్ణ, ప్రత్యేక అధికారి ప్రశాంతి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాజావలి గంధోత్సవం

అమరచింత: పట్టణంలో వెలసిన సయ్యద్ షా రాజావళి దర్గా షరీఫ్ గంధోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజావళి ఉర్సులో భాగంగా మూడురోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా దర్గా షరీఫ్‌కు గంధాన్ని మేళతాళాలతో ఊరేగించారు. పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లో గల హఫీజ్ సాబ్ ఫరీద్ దర్గా ఇంటి నుంచి దర్గా షరీఫ్ వరకు భక్తిశ్రద్ధలతో తరలించారు. వెండితో తయారు చేసిన రాజావళి దర్గా ప్రతిమను పీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ తలపై మోసుకొని దర్గాకు చేర్చారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్, తౌఫిక్, మహేందర్ రెడ్డి, దర్గా కమిటీ సభ్యులు ఖాజమైను, రఫీయొద్దీన్, ఇంతియాజ్, ఖాసీం, అన్సారీ లతో పాటు మౌలానా అల్తాఫ్ బేగ్ పాల్గొన్నారు.



గంధోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాగరాజ్‌గౌడ్

సమస్యల పరిష్కారానికి ధర్నా

అమరచింత: మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా కార్మికులకు ఏరియల్ ఇవ్వకుండా వేధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులకు వారాంతపు సెలవులు, దుస్తులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్‌ఖాజాకు వినతిపత్రం అందించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 17 వరకు ఏరియల్స్ క్లియర్ చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, యూనియన్ నాయకులు ప్రభాకర్, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, సునీల్, కాకి శ్రీను, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాలలో..



సోళీపురంలో..

ఆత్మకూర్: ఆత్మకూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. 18 మంది విద్యార్థులు బోధన ఉపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వర్తించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కేశవాచారి, సీఆర్పీ సౌమ్యరాణి ఉన్నారు.

పెబ్బేరు: మండలంలోని పాత సూగూర్, యాపర్ల, వైశాఖాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి ప్రాథమిక పాఠశాల, వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. వీరిలో చక్కని ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వరలక్ష్మి, ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు భరత్‌కుమార్, నరసింహ, రమేష్, రాజు, శశికళ, నర్మద పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు తెల్లరాళ్లపల్లి, కేతేపల్లి భగత్‌సింగ్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, మండల నోడల్ ఆఫీసర్ శంకరయ్య, ఆయా పాఠశాలల హెచ్ఎంలు అలివేలు, లక్ష్మణ్‌యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని విజేత హైస్కూల్‌లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కలెక్టర్‌గా మినహాజ్, డీఈఓగా భానుతేజ, ఎంఈఓగా తరణి, హెచ్ఎంగా విజయలక్ష్మి చక్కటి పాత్రను పోషించారు. ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులను అందించామని ప్రిన్సిపాల్ మోహన్, కరస్పాండెట్ లక్ష్మీనారాయణలు తెలిపారు.

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు కల్వరాల, సంగినేనిపల్లి పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ శశిధర్, సర్పంచ్ నర్సింహారెడ్డి, శ్రీనివాసులు, భానుచందర్, రాజు, కృష్ణవేణి, చంద్రశేఖర్, షబ్బీర్ అహ్మద్, అలివేల, ప్రధానోపాధ్యాయులు బాలీశ్వరయ్య, కురుమూర్తి, చిన్నరాముడు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం గౌతమి విద్యాలయంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి పాఠశాల కరస్పాండెంట్ పులేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు జయలక్ష్మి, రేణుక, భాగ్యమ్మ, సుల్తానాబేగం, కృష్ణవేణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.